కర్నూలు | నంద్యాల
వార్త
30 మార్చి 2026 సోమవారం పేజీలు 4

# ఘనంగా.. టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం

**: జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ**

**కర్నూలు హాస్పిటల్ మార్చి29 ప్రభాతవార్త :**

కర్నూల్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్, బెందుల తిరుమల నాయుడు, కేఈ ప్రభాకర్, డాక్టర్ కెవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ 1982 మార్చి 29న నందమూరి తారకరామారావు ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం టిడిపిని స్థాపించారని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని 1983 ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించి కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికారని గుర్తుచేశారు. మండల వ్యవస్థ, రెండు రూపాయలకు కిలో బియ్యం, గృహనిర్మాణం, పింఛన్లు వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని వివరించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కొనసాగుతోందని, నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇష్టకామేశ్వరి అమ్మవారి పేరిట..

# భక్తులపై.. దోపిడి..!?

### పర్మిషన్ టికెట్ల పేరుతో.. అటవీశాఖ ధరలు పెంచి విక్రయం..?

**ప్రకాశం జిల్లా నక్కంటి జంగిల్ రైడ్ పేరుతో.. అటవీశాఖ అధికారులు శ్రీశైల మల్లన్న భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనానంతరం ప్రకాశం జిల్లా పరిధిలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు ఎంతో మక్కువ చూపుతుంటారు. అమ్మవారిని దర్శించుకుంటే మంచి ఫలితాలు ఉంటాయన్న భక్తుల నమ్మకాన్ని అటవీశాఖ అధికారులు ఆసరా చేసుకొని అధిక ధరలకు టికెట్లను విక్రయిస్తూ అటవీశాఖ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినబడుచున్నాయి.**






2లో

**శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 29, ప్రభాతవార్త :**

అమ్మవారి దర్శనం కు వెళ్లాలంటే శిఖరేశ్వరం దగ్గర ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద క్యూలో ఉంటే టికెట్టు ధర రూ.1,000/లను నిర్ణయించారు. అటవీశాఖ నిబంధనల మేరకు భక్తులను కొద్ది మేరకే అనుమతి ఇస్తామన్న అధికారులు అవి కాస్త గాలికి వదిలేశారన్న



విషయం భక్తుల్లో చర్చ నీయాంశముగా మారింది. కేవలం అటవీశాఖ అధికారులు చెప్పేది ఒకటి, చేసేది మరొకటిని భక్తులు విస్తుపోతున్నట్లు సమాచారం. పర్మిషన్ టికెట్ల పేరుతో భక్తుల నడ్డి విరిచేలా రూ.1,500/లకు పెంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్న వాస్తవం.. భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది.

# అనుమతులు.. లేవు..!

- ఎవ్వరు ఏమి చేయలేరు
- పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు
- అధికారులకు రియల్ వ్యాపారుల బెదిరింపులు
- రాజకీయ అండలతో చెలరేగుతున్న రియల్ ఎస్టేట్

● వివరాలు 2లో



**భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. రియల్ బూమ్ మళ్లీ మొదలైంది. ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్లను దర్జాగా వేస్తున్నారు. అడిగిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారు. అధికారం మాదే ఎవ్వరు ఏమి చేయలేరని, తాము చెప్పిందే వేదమని రీతిలో హుకుం జారి చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పల్లె సీమలకు పాకింది. మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్యాపిలి పట్టణంతో పాటు పల్లెసీమలలో జోరుగా వెలుతున్న అక్రమ వెంచర్లపై.. ప్రభాతవార్త కథనం.**

**ప్యాపిలి మార్చి 29 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దపూజర్ల గ్రామంలో సచివాలయం కార్యాలయం పక్కనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు దర్జాగా అక్రమ వెంచర్ వేసి స్థలాల విగ్ర విక్రయాలను సాగిస్తున్నారు. పంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని అధికారులు ఘంటాపథంగా చెప్పన్నారు. అనుమతులు లేకుండ వెంచర్లు వెయ్యడంపై ఎవరైనా అడిగితే అధికారంలో ఉన్నాం.. ఎటువంటి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదనే రీతిలో బెదిరింపులకు దిగుతున్నారు. అధికార పార్టీ అండ ఉండగా తామెందుకు అనుమతులు తీసుకోవాలని ప్రశ్నిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం కార్యాలయానికి సెలవు రోజున వెంచర్ల వేశారని చెప్పడం శోచనీయం.

## శాసన మండలిలో రాజధాని బిల్లును ప్రవేశపెట్టాలి



**కర్నూలు అర్బన్ మార్చి 29 ప్రభాతవార్తః**

అమరావతి విషయంలో రైతులను మరొక్కసారి మోసం చేయడానికి చంద్రబాబు సిద్ధమయ్యారని మండిపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వి విజయ మనోహరీ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో అమరావతి రాజధాని బిల్లును ప్రవేశపెట్టి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. వైస్సార్సీపీ సభ్యులకు భయపడి శాసన మండలిలో బిల్లును ప్రవేశపెట్టలేదన్నారు.వైస్సార్సీపీ ఎప్పుడు రాజధాని అమరావతికి వ్యతిరేకం కాదని, కానీ రాజధాని పేరుతో దోపిడీ, అవినీతికి వ్యతిరేకం అని అన్నారు. శాసన మండలిలో బిల్లు ప్రవేశ పెడితే వీళ్ళ దోపిడీ, అవినీతిని ప్రశ్నిస్తారని మండలిలో ప్రవేశ పెట్టలేదు అని, ఈ విషయాన్ని ప్రజలలోకి తీసుకెళ్తామని అన్నారు అమరావతి పేరిట ఇన్సైడ్ ట్రేడింగ్ జరిగిందని, రైతులకు రావాల్సిన ప్లాట్లు, అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. తక్షణమే శాసన మండలిలో రాజధాని బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, షరీఫ్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల కోసం.. పుట్టిన పార్టీ టిడిపి

**: జెండా ఎగరవేసి ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే కోట్ల**

**డోన్ మార్చి 29 ప్రభాతవార్తః**

తెలుగు ప్రజల కోసం 1982 మార్చి 29 తేదీన దివంగత నేత ఎన్టీ రామారావు పార్టీని స్థాపించి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు 44వ ఆవిర్భావ దినోత్సవ పురస్కారాన్ని పురస్కరించ కొని టిడిపి నాయకులు చేత ప్రమాణం చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలుగు ప్రజలకు ఎన్టి రామారావు తిరుగులేని నాయకుడిగా ముద్ర పొందిన వ్యక్తిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిగా నిలిచారని కొనియాడారు ఆయన పార్టీని స్థాపించిన వెంటనే జరిగిన ఎన్నికల్లో అఖండ



విజయం సాధించి అధికారం చేపట్టి ప్రజల గుండెల్లో గెలిచారు అదేవిధంగా రాష్ట్ర ప్రజలకు ప్రజాస్వామ్యం అంటే ఏమిటి అని ప్రజల్లోకి అవగాహన కలిగించిన వ్యక్తిగా పేరుపొందారని తెలిపారు ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి బాటలో నడుపుతున్నారని పేర్కొన్నారు అదేవిధంగా సీఎం సహాయ నిధి కింద దాదాపు 34 లక్షలు రూపాయలను బాధితులకు అందజేశారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో డైరెక్టర్లు వలసల రామకృష్ణ కుమ్మరి సుధాకర్ సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ శేషు ఫణి గౌడు పెద్ద కేశవ గౌడ్ లక్క సాగరం లక్ష్మారెడ్డి బేతంచెర్ల ప్రసన్న లక్ష్మి కోట్రికే పని రాజు కోట్రికే హరికిషన్ సింగిల్ విండో ప్రెసిడెంట్ చనుగొండ్ల శ్రీరాములు భలే బాధ పరమేశు భూమా నాగన్న కొచ్చేరువు మల్లికార్జున అశోక్ గోసానుపల్లి శ్రీరాములు గుండాల జయరాముడు లారీ భాష దస్తగిరి వేణుగోపాల్ గౌడ్ వడ్డే నరసింహులు వడ్డే రాముడు జయన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా..తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్,మార్చి 29 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల కోసం ఆవిర్భవించిన పార్టీ అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని తనీష్ ఫంక్షన్ హాలులో కర్నూలు నియోజకవర్గం ఆధ్వర్యంలో 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. పార్టీకి కార్యకర్తలే అసలైన బలం అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా కొనసాగుతోందన్నారు. పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ నూతన ఆలోచనలతో నాయకులు, కార్యకర్తలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనిపై అసెంబ్లీలో తీర్మానం



చేసి కేంద్రానికి పంపినట్లు వెల్లడించారు. కర్నూలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. మార్కెట్ యార్డు కమిటీలో స్థానికులకు ప్రాధాన్యం కల్పించామని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, నగర అధ్యక్షుడు కొరకంచి రవి,విక్రమ్ సింగ్, సోమిశెట్టి శ్రీకాంత్, మంసూర్ అలీ ఖాన్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 44వ అవిర్భావ దినోత్సవం



**ఆళ్లగడ్డ, మార్చి 29, ప్రభాతవార్తః**

తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టి రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాల అవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఆళ్లగడ్డలోని రామలింగారెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అవిష్కరించారు. అనంతరం కళ్యాణ మండపంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే అత్యంత బలమైన కార్యకర్తలున్న పార్టీగా టీడీపీ నిలవడం గర్వకారణం అన్నారు. తామ ఈస్థాయిలో ఉన్నామంటే కార్యకర్తల బలమేనని కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మాతలి భూమా శోభానాగిరెడ్డి, మాతండ్రి భూమా నాగిరెడ్డిలు నాకు జన్మనిస్తే కార్యకర్తలు నన్ను అదరించి నాకు పునర్జిన్మనిచ్చారన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు, కార్యకర్తలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని ఆమె తెలిపారు. అనంతరం ఎప్పటి నుండి తెలుగుదేశంలో పార్టీ కార్యకర్తలను ఆమె శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువుటద్దం తెలుగుదేశం పార్టీ

**-రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధిః**



తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువుటద్దం తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో పార్టీ కారా ్యలయం నుండి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు పార్టీకి జై కొడుతూ ఉత్సాహంగా సాగారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ పార్టీ జెండాను అవిష్కరించి అవిర్భావ వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నందమూరి తారక రామారావు గారు 44 ఏళ్ళ క్రితం తెలుగుదేశం పార్టీని స్థాపించారని నాటి నుండి నేటి టీడీపీ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. అనంతరం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి క్రమశిక్షణ, నిబద్దతతో పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న పలువురు టీడీపీ సీనియర్ నాయకులను మంత్రి ఫరూక్ శాలువలతో ఘనంగా సన్మానించి వారితో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దుదేకుల దస్తగిరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, నంద్యాల మార్కెట్యార్డు చైర ్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొప్పుల శివనాగిరెడ్డి, కంచర్ల సురేష్, నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్‌రెడ్డి, జైనాబి, శ్రీదేవి, నాగార్జున, దేవస్థానాల చైర్మన్‌లు చలంబాబు, డా.అనిల్‌కుమార్, ఇసా ్మయిల్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ కొట్టేసే దొంగలను.. అడ్డంగా పట్టుకున్న పోలీసులు..!

**అభినందించిన ఎస్పీ**

**ఎమ్మిగనూరు క్రైం, మార్చి 29 ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బంగారు ఆభరణాల దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు.ఈ నెల 16న బ్యాంక్ నుండి బంగారు ఆభరణాలు తీసుకుని స్కూటీలో ఉంచిన బాధితురాలి బ్యాంకు నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో ఓ దుకాణం ముందు బైక్ ను ఉంచగా, అప్పటికే బాధితురాలిని వెంబడిస్తూ వచ్చిన దొంగలు, స్కూటీ డిక్కీ లో నుండి సుమారు 6 లక్షల 80 వేల రూపాయల విలువైన ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎమ్మిగనూరు టౌన్ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు. ఆదివారం మంత్రాలయం రోడ్డులో శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయం సమీపంలో ఇద్దరు నిందితులను అదుపులోకి



తీసుకున్నారు. నిందితులు బోయ శంకర్ మరియు బోయ కార్తిక్ గా గుర్తించారు. వారి వద్ద నుంచి సుమారు 30 గ్రాముల బంగారు ఆభరణాలు, 1 లక్ష 90 వేల రూపాయల నగదు, అలాగే దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సొత్తు విలువ సుమారు రూ. 6 లక్షల 70 వేల రూపాయలు అని పోలీసులు తెలిపారు. నిందితులు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తిరుగుతూ బ్యాంకుల వద్ద టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్నట్టు,అంతేకాకుండా నకిలీ ఆధార్, పాన్ కార్డులతో పోలీసులు మోసం చేస్తున్నట్టు సీఐ శ్రీనివాసులు తెలిపారు. టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి, కానిస్టేబుళ్లు హుస్సేన్ బాషా, రఘునాథ్, గోపాల్, సుధాకర్, రవి ప్రకాష్ రెడ్డి లు పాల్గొన్నారు. ఎమ్మిగనూర్ పట్టణ ప్రజలకు పోలీసు వారి సూచనలు.! బ్యాంక్ నుండి డబ్బులు లేదా బంగారు ఆభరణాలు తీసుకువెళ్లే సమయం లో ఎటువంటి పరిస్థితులలో సదరు విలువైన వస్తువులను బైక్ కవర్ లలో గాని, స్కూటీ డిక్కిలలో గాని, కార్ సీట్ లలో గాని పెట్టి వెళ్లకూడదు. వాహనాలను ఎక్కడైనా పార్క్ చేసినప్పుడు వాటిలో విలువైన వస్తువులు ఉంచరాదు. గృహ మరియు షాప్ ల వద్ద సిసిటివి కెమెరాలు స్వచ్ఛందముగా ఏర్పాటు చేసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కర్నూలు అర్బన్ మార్చి 29 ప్రభాతవార్త :**

కల్లూరు పరిధిలోని 33వ వార్డ్ పాత కల్లూరులో నేడు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, టీడీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి హాజరై పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## క్షేత్రంలో భక్తుల రద్దీ..!

**శ్రీశైలం ప్రాజెక్ట్ మార్చి 29, ప్రభాతవార్త :**

శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో ఆదివారం నాడు భక్తులతో కిక్కిరిసిపోయింది.ఆలయ క్యూలైన్లన్నీ నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలం తరలివచ్చారు.ఈ క్రమంలోని శ్రీశైలం రహదారులన్నీ వాహనాలతో నిండుకున్నాయి. అదేవిధంగా శ్రీశైలం కు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతాళ గంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ ఉన్నారు. తదుపరి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకున్నారు.భక్తులకు ఇబ్బంది లేకుండా దేవస్థానం అల్పాహారం, మంచినీరు, అందించడం జరుగుతుంది. ఆలయ క్యూ లైన్ లన్నీ నిండిపోవడంతో మల్లన్న దర్శనం ఆలస్యంగా సాగుతుంది.మల్లన్న దర్శన భాగ్యం కొరకు వచ్చిన భక్తులు కు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.



# జనాబా లెక్కలతో అబివృద్ధి ప్రణాళికలకు బలం




**నంద్యాల, మార్చి29, ప్రభాతవార్తప్రతినిధి :** జనాబా గనన (సెన్సస్) దేశాబివృద్దికి కీలకమని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు అదివారము నంద్యాలపట్టణంలోని అయ్యలూరు మెట్టలో ఉన్న ఎస్వీఅర్ ఇంజనీరింగు కళాశాల్లో నిర్వహించిన జనగణన శిక్షణ ముగింపు కారన్యక్రమానికి అమె ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఈసందర్బముగ కలెక్టరు మాట్లాడుతూ అబివృద్ది ప్రణాళికు రూపొందించడానికి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఉపాది అవకాశాలను పెంపొందించడానికి జనాబా గణన ఎంతో అవసరమని తెలిపారు. జిల్లాలో సుమారు 6లక్షల కుటుంబాలు 20లక్షల జనాబా ఉన్నట్లు అంచనా ఉందని చెప్పారు. జనగణ నలో వయస్సు అదారముగా జనాబా విభజన యువత సంఖ్య వంటి ముఖ్యమైన వివరాలు సేకరించబడతాయని వివరించారు. ఈ ప్రర్కఇయలో జిల్లా కలెక్టరు ప్రిన్సుపల్ సెన్సస్ అఫీసరుగా వ్యవహరిస్తారని తహశీలుదారు మరియు మున్సుపల్ కమీషనర్లు చార్జ్ అఫీసర్లుగా పని చేస్తారని తెలిపారు. శిక్షకులను వారి అనుభవం భోదన నైపుణ్యాలు మరియు గత అనుభవాలను పరిగణలోకి తీసుకుని జాగ్రత్తగా ఎంపిక చేసినట్లు చెప్పారు. 2027 జనగణ ప్రక్రియ 2025 పిబ్రవరి నుండి దేశవ్యాప్తంగా ప్రారంభమై 15 నేండి 20 రోజుల పాటు కొనసాగనుందిన తెలిపారు. ముందుగా హౌస్ లిస్టింగు అపరేషన్స్ నిర్వహించి ప్రతిగృహానికి ప్రత్యేక సెన్సస్ హౌస్ నెంబర్లు కేటాయిస్తారని చెప్పారు. జనగణన కోసం మొత్తం ప్రాంతాన్ని బ్లాకులుగా విభజిస్తారని ప్రతి బ్లాక్ లో సుమారు 20ఇళ్లు 700 నుంచి 800 మంది జనాబా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తారని వివరించారు. భౌగోళిక పరిస్థితుల అదారముగా ఈ పరిమాణంలో మార్పులు ఉండవచ్చుని ముఖ్యంగా చెంచు గూడెంల వంటి ప్రాంతాల్లో ఇల్ల మద్య దూరము ఎక్కువగా ఉన్నప్పటికి ఒకే బ్లాక్‌గా పరిగణించాల్సి వస్తుందని చెపా్ఉ. హౌస్ లిస్టింగు అనంతరము ఎన్యుమరేషన్ ప్రక్రియ ప్రారంభము అవుతుందని చెప్పారు. ఈ సారి మొదటిసారిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ విదానాన్ని ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ప్రజలు అన్‌లైన్ ద్వారా ఎక్కడి నుండైనా తమ గృహ వివరాలను జియో ట్యాగ్ చేసి నమోదు చేయవచ్చుని అనంతరము ఫిల్డు అదికారులు వాటిని దృవీకరిస్తారని వివరించారు. ఇప్పటి వరకు పేపర్ అదారిత విదానములో నిర్వహించిన జనగణనను ఇకపై పూర్తిగా డిజిటల్ విదానములో సాఫ్ట్‌వేర్ మరియు మొబైల్ యాప్‌ల ద్వారా నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 78శాతము మంది గ్రామీణ ప్రాంతాల్లో 22శాతము మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని చెప్పారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి లో వ్యవసాయ మరియు అనుబంద రంగాల వాటా 42శాతము సేవారంగం 39శాతము పారిశ్రామిక రంగం 19శాతము ఉందని వివరించారు. జనగణన ప్రక్రయలో మానవ వనరుల పాత్ర అత్యంత కీలకమని గణన నిర్వహించే సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించడము అవసరమని కలెక్టరు చెప్పారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– టీడీపీ కార్యాలయంను ప్రారంభించిన నేతలు**



**కోడుమూరు, మార్చి 29, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్, సినియర్ టీడీపీ నేత డి.విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరిలు హాజరయ్యారు. ముందుగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వస్తున్న టీడీపీ నేతలకు స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కోడుమూరులో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయంను టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలు ప్రారంభించారు. అనంతరం నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తరువాత టీడీపీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు, జిల్లా టీడీపీ యువనేత దివంగత డి.రాజావర్ధన్‌రెడ్డిల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ అమర్ రహే, జై తెలుగుదేశం, జై..జై తెలుగుదేశం, రాజావర్ధన్‌రెడ్డి అమర్ రహే, విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అలాగే పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన పార్టీ కేకును నేతలు కట్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో టీడీపీ నేత డి.విష్ణువర్ధన రెడ్డి ప్రసంగించారు. తెలుగు ప్రజల ఆరాధ్యదేవుడుగా దివంగత ఎన్.టి.రామారావు నిల్చారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే అనేక విప్లవాత్మక రాజకీయ సమానతలు, సంస్కృణలను తీసుకొచ్చిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. అంతే గాక బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా టీడీపీ నిల్చిందన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే టీడీపీని గెలిపించాలన్నారు. కోడుమూరు ప్రజల దాహార్తికి గతంలో హంద్రీ నీవా పథకం నుంచి నీటి మళ్లించి నీటి సమస్యలను ఎదుర్కొన్న విషయాన్ని ఈ సభల్లో గుర్తు చేశారు. అంతే గాక తాను గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని, త్వరలో కోడుమూరు ప్రజల శాస్వత మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం 39 కోట్ల రూపాయలను విడుదల చేసిందన్నారు. త్వరలో వీటికి శంఖస్థాపన చేయనున్నట్లు చెప్పారు. కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం హయంలోనే రాష్ట్రంలో అనేక రంగాలల్లో అభివృద్ధి సాధించగలిగిందన్నారు. అనంతరం స్థానిక చిన్నబోయ వీధిలో మహిళలు తాగు నీటి విషయంపై టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. తమకు ప్రతి రోజు పంచాయతీ అధికారులు కలుషితమైన నీటి సరఫరా చేస్తున్నారని నేతలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ అనుగొండ రామక్రిష్ణారెడ్డి, నీటి సంఘాల అధ్యక్షులు జయ్యన్న, కె.యి మల్లికార్జునగౌడ్, స్థానిక టీడీపీ నాయకులు గంగాధర్‌నాయుడు, రవీంద్రగౌడ్, గోపాల్‌నాయుడు, బడేసాగౌడ్, బలరాము, మోడల్ స్కూల్ చైర్మన్ మధు, డీలర్ క్రిష్ణ, లింగం బాలక్రిష్ణ, ప్యాలకుర్తి వెంకటేశ్వర్లు, సీతారాముడు, లద్దగిరి పట్టెమధు, శంకర్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, వర్కూరు అయ్యప్ప, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.





## వంకదారు శ్రీనాథ్‌గుప్తా సేవలకు సత్కారం...



**ఆదోనిలీగల్, మార్చి 29, ప్రభాతవార్త;** ఆదోని అవోపా, వామ్, వాసవీ క్లబ్, ఐఐఎఫ్, ఐవీఎఫ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 23వ విడత స్వర్ణామృత ప్రాసం మందును ఆదివారం స్థానిక అభయాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించారు. మొత్తం 235 మంది చిన్నారులకు స్వర్ణామృత ప్రాసనం మందును వేసినట్లు అవోపా పట్టణాధ్యక్షులు, వామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (సైల్) ప్రధాన కార్యదర్శి వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఈ మందును వేయడం వల్ల చిన్నారులకు జ్ఞాపకశక్తి, ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. చిన్నారులకు ఈ మందును ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. శ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి ఆశీస్సులతో ప్రతినెలా పుష్యమి నక్షత్రం రోజున ఈ మందును అందిస్తున్నట్లు చెప్పారు. **శ్రీనాథ్‌గుప్తా సేవలకు సత్కారం :** వంకదారు శ్రీనాథ్‌గుప్తా ఆంధ్రప్రదేశ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందుకు, తెలంగాణ ప్రభుత్వం వారి క్రాంతి పురస్కారం అందుకున్నందుకు వామ్, అవోపా, ఐవీఎఫ్, ఐఐఎఫ్ తరపున వాసవీ క్లబ్ అధ్యక్షులు యాతగిరి వెంకటేశ్వర్లు వారి సతీమణి మైత్రేయిమణి ఆయనకు శాలువా వేసి సన్మానించారు. పూలమాలలు వేసి బుకే, మెమోంటోను అందజేశారు. వంకదారు శ్రీనాథ్‌గుప్తా సేవలు మరువలేనివని కొనియాడారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త రాయచోటి సుధాకర్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మాన గ్రహీత వంకదారు శ్రీనాథ్‌గుప్తా మాట్లాడుతూ ప్రజాసేవకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. వామ్, అవోపా, ఐవీఎఫ్, ఐఐఎఫ్ సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. వాసవీ క్లబ్ అధ్యక్షులు యాతగిరి వెంకటేశ్వర్లు, మైత్రేయమణి దంపతులు, ఐవీఎఫ్ అధ్యక్షులు ప్రతాప్ ఈరన్నశెట్టి, శ్రీదేవి దంపతులు, ప్రెసిడెంట్ మిరియాల శ్రీధర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓజీ నాగరాజు, డాక్టర మితీలేష్, డాక్టర్ చందన, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పుర ప్రముఖులు, అవోపా సభ్యులు ఎన్.వెంకటేష్‌బాబు, ఎం.వెంకటేశ్వర్లు, రత్నయ్య, రాజేష్, రాఘవేంద్ర, రఘు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



**ఆళ్లగడ్డ, మార్చి 29, ప్రభాతవార్త:** ఆటోల్లో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకొని సర్వీసు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు ఉంటుందని పరిమితి ప్యాసింజర్‌లతో ఆటోలు నడిపి ప్రమాదాలు నివారించాలని నంద్యాల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ నాయక్ తెలిపారు. ఆదివారం ఆళ్లగడ్డలో ఆటోలను రోడ్డు పక్కన ఆపి వాటిలో ప్రయాణికుల సంఖ్య, సురక్షిత పరిమితులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఓవర్‌లోడ్‌తో వెళ్లె ఆటోలు ప్రాణాంతకాలుగా మారతాయన్నారు. డ్రైవర్‌లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండి రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఆటో డ్రైవర్ల కేవలం ఆదాయం కోసం ప్రాణాలతో చేలగాటం ఆడే పద్ధతులను వదిలేయాలని సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లైసెన్సులు రద్దుచేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా టీడీపీ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలు

**బేతంచెర్ల, మార్చి 29, ప్రభాతవార్త:** స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ నందు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్నలక్ష్మీ ఇతర నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని సంజీవనగర్, ఇతర కాలనీల్లో ఆర్ఎస్ రంగాపురం, సిమెంటు నగర్ తదితర గ్రామాల్లో అయా గ్రామ నాయకులు టీడీపీ జెండాను ఎగురవేయడం జరిగింది. అయా కార్యక్రమాల్లో మిఠాయిలు పంపిణి చేసుకున్నారు. పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రజలే దేవుళ్ల సమాజమే దేవాలయంగా భావించి నాడు తెలుగుదేశం పార్టీని తెలుగువారి ఆత్మగౌరవం కోసం స్థాపించడం జరిగిందన్నారు. అయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు రామాంజనేయులు, రామగోపాల్, కార్యకర్తలు లొడ్డ శేఖర్, సుభాన్, అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి ముసాయిదా చట్టం అవగాహన సదస్సు




**కర్నూలు విద్య, మార్చి 29, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో జరిగిన హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి ముసాయిదా చట్టం అవగాహన సదస్సు జిల్లా అధ్యక్షులు టీసీ మద్దిలేటి కార్యక్రమం గురించి ప్రస్తావన చేస్తు దేశానికిస్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించుకునే స్వతంత్ర్యం నేటికి రాలేదు. ప్రభుత్వాలు హిందూ దేవాలయాల నిర్వహణ చేయడం రాజ్యాంగంలోని 12, 25, 26 అర్టికల్ ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని తెలియజేశారు. అదోని జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బసవన్న గౌడ్ మాట్లాడుతూ విధర్మీయ, కుహనా సెకు ్యలర్, హిందూ వ్యతిరేక నాయకులు తమ ప్రభుత్వాల పాలనలో హిందూ దేవాలయాలకు నిరంతరం ద్రోహం చేస్తున్నాయన్నారు. వక్తగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి గూడా సుబ్రమణ్యం మాట్లాడుతూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తం చేసి ఆలయాలకు స్వయం ప్రతిపత్తిసాధించడం కోసం విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రియం స్వయం సేవక్ సంఘ్ ప్రచార ప్రముఖ్ భయ్యి వాసు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఇప్పుడు అన్ని జిల్లాల్లో జిల్లా వారిగా ఆంధ్రప్రదేశ్ హిందూ దేవాలయాల స్వతంత్ర నిర్వహణకు తయారు చేసిన ఈ నూతన ముసాయిదా చట్ట అవగాహన సదస్సులను నిర్వహించున్నదని ఈసదస్సులకు జిల్లాలోని అనేక మంది ముఖ్యులను ఆహ్వానించి వారికి ఈ ముసాయిదా చట్ట వివరాలను అందించి వారి సూచనలు, సలహాలను కూడ స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీలలితా పీఠం వ్యవస్థాపకులు గురు మేడా సుబ్రమణ్య స్వామి, రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, ప్రముఖ్ ప్రతాపరెడ్డి, గోవిందరాజులు, ఈపూరి నాగరాజు, హనుమంతురెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి క్రైస్తవుడు తగ్గింపు స్వభావం అలవర్చుకోవాలి

**– మట్టలతో ఆలయం చుట్టు ప్రదక్షణ చేస్తున్న క్రైస్తవులు**

**రుద్రవరం, మార్చి 29, ప్రభాతవార్త:** ప్రతి క్రైస్తవుడు వినయ విధేయత తగ్గింపు స్వభావాన్ని అలవర్చుకోవాలని రెవ.సురేష్‌బాబు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని సిఎస్ఐ సంఘం లోని క్రైస్తవులతో పాటు పేరూరు, బీరవోలు, పెద్దకంబలూరు, చిన్నకంబలూరు, నర్సాపురం, తిమ్మనపల్లి, అప్పనపల్లి పలు గ్రామాల్లోని క్రైస్తవ సంఘస్థులు మట్టల ఆదివారం పురస్కరించుకొని భక్తిశ్రద్దలతో చర్చిల్లో ప్రార్థనలు జరిపారు. మట్టల ఆదివారం సందర్భంగా పాస్టర్ సురేష్‌బాబు సంఘస్థులనుద్దేశించి మాట్లాడుతూ ఈస్టర్ గుడ్‌ఫ్రైడ్‌లకు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా క్రైస్తవులు నాటి నుండి నేటి వరకు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఏసుక్రీస్తు వినయం విధేయతలు తగ్గింపు స్వభావాన్ని కలిగిన విధంగానే ప్రతి క్రైస్తవుడు తగ్గింపు స్వభావం కలిగి ఉండాలని ఆయన బోధించారు. సంఘస్థులు మట్టలు చేతపట్టుకుని చర్చి చుట్టు ప్రదక్షణలు చేశారు.

## చలివేంద్రం ప్రారంభ్నిచిన ఎంపిడిఓ




**ఓర్వకల్లు (కర్నూల్ సిటీ), మార్చి 29, ప్రభాతవార్త :** వివిధ గ్రామాల నుండి తమ పనుల కోసం మండల కేంద్రానికి వస్తున్న ప్రజల దాహర్తి తీర్చటానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయని ఓర్వకల్లు ఎంపిడిఓ నాగ అనసూయ తెలిపారు. ఓర్వకల్లు పంచాయతీ ఆధ్వర్యం లో చలివేంద్రాన్ని ఓర్వకల్లు బస్టాండ్ వద్ద శనివారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, ప్రజలు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు మంచి నీరు ఎక్కువ తాగాలని ఆమె సూచించారు. ప్రధాన కూడళ్లలో, మండల కేంద్రాలకు వచ్చే ప్రజల కోసం ముఖ్యమైన ఆఫీస్ ల వద్ద, మార్కెట్ లాంటి సంత బజార్ ల వద్ద, పల్లెలనుండి ప్రధాన రహదారులను కలిపే బస్టాప్‌లు వద్ద, ఇలాంటి చలివేంద్రాలు వీలైనన్ని ఎక్కువ ఉండేలా చూడాలని, అధికారులను, నాయకులను, వివిధ సంఘాలను ఆమె కోరారు. ఎంపిడిఓ నాగ అనసూయ తో పాటు పంచాయతీ కార్యదర్శి నాగరాజు, నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి, సొసైటీ చైర్మన్ సుధాకర్ రావు తో పాటు టీడీపీ నాయకులు మరియు మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ వేడుకలు ..



**పెద్దకడబూరు, మార్చి 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరు లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు టిడిపి నేతలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు స్వీట్లు పంచుకున్నారు అలాగే హెచ్ మురవని చిన్న తుంబలం బసలదొడ్డి మేక దోనా కంబదహాల్ చిన్న తుంబలం జాలవాడి గంగులపాడు హనుమాపురం తదితరుల తదితర గ్రామాల్లో అయా గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో టిడిపి జెండాలను ఆవిష్కరించారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు పేద ప్రజల అభ్యున్నత కోసం ఆనాడు నటసార్వభౌముడు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించి 9 నెలలకే అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు తెలుగు ప్రజల ఖ్యాతి దేశంలో మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బాబురావు మండల కన్వీనర్ జి మల్లికార్జున టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల ఏసేపు విజయకుమార్ హనుమంత్ రెడ్డి దశరథ రాముడు ముక్కన్న అంజి కందనాతి నరసప్ప మురళీకృష్ణ నాయుడు సత్య గౌడ్ ఎంజి నరసన్న కలగట్ల లక్ష్మన్న నరసయ్య రామాంజనేయులు నరసయ్య హజరత్ వలి నరసింహులు నాగేష్ మానప్ప రాజు శివప్రసాద్ యోహాన్ పలు గ్రామాలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు

## సామ్రాజ్యవాదం పై అక్షరాగ్రహమే బిసాన్ ఓవ్ డా



**కర్నూలు సీటీ, మార్చి 29, ప్రభాతవార్త :** సామ్రాజ్యవాద కాంక్ష పెరగటం మూలానే దేశాల మధ్యన యుద్ధం నెలకొన్ని మానవ జీవితం అతలాకుతలమవుతుందని యుద్ధం వల్ల జరిగే నష్టాలను విధ్వంసాలను తెలియజేస్తూ రాసిన అక్షరాగ్రహమే బిసాన్ ఓవ్ డా కవిత్వమని ప్రజాశక్తి డిప్యూటీ ఎడిటర్ వి. రాంభూపాల్ అన్నారు. ఆదివారం ఉదయం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని పాత బస్టాండ్ సమీపం బావర్చి ఫంక్షన్ హాల్లో కవి చౌశా రచించిన కవిత్వాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని అగ్ర రాజ్యాల ఆధిపత్య దురహంకార ధోరణి అత్యంత ప్రమాదకరంగా మారిందని అన్నారు. ఒక సాధారణ జర్నలిస్ట్ బిసాన్ ఓవ్ డా గాజా లో జరుగుతున్న మారణకాండనీ వర్తమాన ప్రపంచానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండడం గమనార్హమని ఆ జర్నలిస్ట్ పేరుతో ఈ పుస్తకం తీసుకురావడం స్పూర్తి నిస్తుందని అన్నారు. లక్ష మందికి పైగా గాజాలో చనిపోవడం ఇందులో పసిపిల్లలు మహిళలు ఉండడం దురదృష్టకర పరిణామం అని అన్నారు. ఈ నేపథ్యంలో కవులు అక్షరాలతో చైతన్యాన్ని పరిచి అక్షరాలని ఆయుధాలుగా చేసుకుని రచనలు చేయడం సమాజాన్ని చైతన్య పరచడం గొప్ప సంకల్పం అని అన్నారు. నంది అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్య మాట్లాడుతూ కవి చౌశా రాసిన ప్రతి పుస్తకం వర్తమాన ప్రపంచంలో ఉన్న సమస్యల అన్నారు. పుస్తక అనువాదకులు జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సామ్రాజ్యవాద వైఖరిని ఈ కవిత్వంలో అనువదించడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదం విషనాగై సమాజాన్ని కాటేస్తూ ఎందరినో బలి తీసుకుంటుందని అన్నారు. తెలుగు కళ స్రవంతి అధ్యక్షులు ఇనాయతుల్లా మాట్లాడుతూ బాధితుల పక్షాన కవి నిలబడి కవిత్వంతో యుద్ధం చేస్తున్నాడని అన్నారు. బాధితుల పక్షాన నిలబడ్డ వ్యక్తులే ప్రజాకవులని అన్నారు. ఆంగ్ల అనువాదాన్ని ఎడిటింగ్ చేసిన కవి ఆకెపోగు నాగరాజు మాట్లాడుతూ కవిత్వంలో వర్తమాన ప్రపంచంలో జరుగుతున్న ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధ కవితలు కూడా ఉన్నాయని అవి కూడా ఆంగ్ల అనువాదం అయ్యాయని వర్తమాన సమస్యల తో కూడిన ఈ కవిత్వం ఆదరణకు నోచుకుంటుందని అన్నారు. నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా మాట్లాడుతూ కవి ఈ కవిత్వంలో అనేక ప్రశ్నలు సంధిస్తున్నాడని ప్రశ్నలే సంధించకపోతే కవిత్వం ఎలా రాణిస్తుందని అన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ భాషను అనువదించడం మామూలు విషయమేనని కానీ భావాన్ని అనువదించడమే గొప్ప అనువాదం అని అన్నారు. అర్థవంతమైన వాక్య నిర్మాణం భాషా నైపుణ్యం ఉన్నప్పుడు మాత్రమే గొప్ప అనువాదమై ప్రజలం పొందుతుందని ఈ ప్రయత్నం ఈ పుస్తకంలో జరిగిందని అనేక భాషా సంక్లిష్టతలు వాక్య దోషాలు అధిగమించి గొప్ప పుస్తకంగా మన ముందు ఉందని అన్నారు. సభాధ్యక్షులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఏ మూలన సమస్య ఉన్నా కవి చౌశా తన కలంతో విరుచుకుపడుతున్నాడని అతని కలమే ఆయుధమని అన్నారు. కలంపోరు చేసిన వ్యక్తులే ఈ సమాజ మార్పుకు కారకులవుతారని అన్నారు. సమావేశంలో కవులు గౌరెడ్డి హరిచంద్ర రెడ్డి, మారుతి పౌరోహితం, విరసం రాష్ట్ర నాయకులు పాణి, కళ్యాణదుర్గం స్వర్ణలత, తెలుగు వెంకటేష్, యస్ డీ వి అజీజ్, ఆవుల చక్రపాణి యాదవ్ వియులు తనగల, డి. పార్వతయ్య పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు నాగరాజు యూనస్ పాల్గొన్నారు.

## ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ఎమ్మిగనూరు, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగు దేశం 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 27వ వార్డులో ఘనంగా కార్యక్రమాని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మరియు ఎమ్మిగనూరు శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ముందుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, యుగపురుషుడు ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఎం బి మహేష్, వార్డ్ బూత్ కన్వీనర్ హాసిన్, వార్డు ప్రధాన కార్యదర్శి సురేష్ హనుమాన్, ప్రధాన కార్యకర్తలు బుగిడే నాగరాజు విజయ్, తిమ్మప్ప, నవీన్ , శివలు ముఖ్యంగా పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలుగుదేశం పార్టీ అనేది కార్యకర్తల పార్టీ అని మరోసారి చాటిచెప్పుతూ ప్రతి ఇంటికి చేరేలా పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు.

## కార్యకర్తల ఉత్సాహంతో కళకళలాడిన వేడుకలు..



**ఎమ్మిగనూరుటౌన్, మార్చి 29, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణములో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యములో అన్ని వార్డులో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యకర్తల ఉత్సాహంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎవార్డుల వారు ఆవార్డులలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం, తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు మరియు బీవీ మోహన్ రెడ్డి చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పట్టణములోని 34 వ వార్డు ఇంచార్జ్ రామకృష్ణ ఆధ్వర్యములో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు భోజనాన్ని వడ్డించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా సాగి, పార్టీ ఐక్యతను ప్రతిబింబించింది. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు మరియు అభిమానులు భారీగా పాల్గొన్నారు. పార్టీపట్ల నిబద్ధతతోపనిచేస్తూ ప్రజలకుసేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## చేనేత జీవనాధారంపై దెబ్బకొట్టొద్దు : ఖాసీం వలి



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 29, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘాన్ని ఆప్కోలో విలీనం చేయాలనే ప్రయత్నాలు చేనేతల భవిష్యత్తును దెబ్బతీసే చర్యలని, చేనేత జీవనాధారంపై దెబ్బకొట్టొద్దు అని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసిం వలి పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కొంతమంది ఉద్దేశపూర్వకంగా ఈ విలీనానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. గత శతాబ్దం నుంచి పద్మశ్రీ మాచని సోమప్ప ఆశయాలతో ఎమ్మిగనూరు చేనేతలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని గుర్తు చేశారు. అలాంటి చేనేత రంగాన్ని బలహీనపరిచే విధంగా ఆప్కోలో విలీనం చేయడం అనేది తగదని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు, రైతులు, కర్షకులు, విద్యార్థి యువత సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మంగళవారం జరిగే సాధారణ సభ్య సమావేశంలో ఈ విలీనానికి వ్యతిరేకంగా గళం విసిపిస్తూ, చేనేతల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవనకొండ, మార్చి 29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో ఆదివారం టీడీపీ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ పార్టీ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కార్యకర్తల సంక్షేమం, ప్రజా సంక్షేమం అనే ద్వంద లక్ష్యాలతో పనిచేసే పార్టీగా టీడీపీ పార్టీ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. ఈ వేడుకల్లో టీడీపీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించి వారి సేవలను గుర్తించి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, అలారుదిన్నే రామారావు, మాల బండ్లయ్య, శాంతికుమార్, ఆకుల వీరేష్, డీలర్ బండ్లయ్య, శేఖన్న, సుభాన్, టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## బోల్తా పడిన మహేంద్ర థార్‌జీప్



**నంద్యాల, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా సుగాలి మెట్ట వద్ద మహేంద్రథార్‌జీప్ అదుపు తప్పి గుంతలో బోల్తాపడటము అందులో ఉన్న వారికి తీవ్ర గాయాలు అయ్యాయని పోలీసులు చెప్పారు. సుగామెట్ట వద్ద నూతనంగా నిర్మాణము చేస్తున్న రోడ్డు హైవే పనుల కోసం గుంత త్రవ్వడముతో అగుంతలో ఈ మహేంద్ర థార్ జీప్ బోల్తా పడింది . ఈ ప్రమాదములో గాయపడి వారిని నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించారు.

## అనుమతులు.. లేవు..!

(మొదటి పేజీ తరువాయి ) : గ్రామంలో 390, 403 సర్వే నెంబర్లలో వెంచర్ల వేయడం, ఇటీవల పంచాయతీ అనుమతి లేకుండా ఇంకో వెంచర్ వేయడం రియల్ దందాకు నిదర్శనం. పంచాయతీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చెబుతున్న పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి ఇక్కడ ఉండాలనుకున్నావా.. లేదనుకున్నావా..మేము ఎటువంటి అనుమతులు తీసుకోం..ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండ వెంచర్లు వేసి ప్లాట్లను విక్రయిస్తూ అనతి కాలంలోనే ధనవంతులుగా మారుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఎవరు ఎన్ని చెప్పినా తమ వ్యవహారం ఇంతేనని అక్రమ వెంచర్ దారులు నిరూపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వెంచర్లను పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. వివరణ: గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే వెంచర్లు వేశారని, విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి వివరించారు..

## ఇష్టకామేశ్వరి అమ్మవారి పేరిట.. భక్తులపై.. దోపిడి..!?

(మొదటి పేజీ తరువాయి ) : పర్మిషన్ టికెట్ల మాటున వసూల్ రాజా, వసుల్ అన్నట్లుగా అటవీశాఖ అధికారుల తీరు దాపురించిందని భక్తులు వాపోతున్నారు. అడవిలో జంతువుల సంరక్షణకు పెద్దపీట వేస్తున్నామని చెప్పున్న అధికారులు ఇష్ట రాజ్యాంగ ఆదాయం కొరకు జీపులను తిప్పడం అటవీ శాఖ నిబంధనలు ఉల్లంఘించినట్లు కాదా...? అని భక్తులు విమర్శిస్తున్నారు. ఇష్టకామేశ్వరి దర్శనంకు వెళ్లాలంటే టికెట్ల కొరకు రాత్రింబవళ్లు పడి కాపలా కాయాల్సి వచ్చిన టికెట్లు దొరకడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు నచ్చిన వారికి మాత్రం నిబంధనలు ఉల్లంఘించైనా సరే టికెట్లను ఇచ్చి మరి వాహనాలు పెట్టి మరి అటవిలో తిప్పడం అధికారులకే చెల్లుబాటు అవుతుందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆ పర్మిషన్ టికెట్లు కావాలన్నా కూడా అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ సమాధానం దాటవేయడం అలవాటుగా మారిందని భక్తులు వాపోతున్నారు. కంచె చేను వేస్తుందన్న చందంలా అధికారులు తాము పాటించేది సక్రమం అని నీతులు చెప్తారే కానీ వాటిని ఆచరణలో శూన్యముగా వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. పర్మిషన్ టికెట్ల పేరుతో ధరలు పెంచి భక్తులకు విక్రయించే విషయం ప్రభుత్వ పెద్దలకు తెలిసే జరుగుతుందా...? లేక అధికారులే సంపాదనే ధ్యేయంగా స్వలాభం...? ఏమైనా చూసుకుంటున్నారా అన్నది వెలుగు చూడాల్సి ఉంది. ఇష్టకామేశ్వరి అమ్మవారి టికెట్ల పేరుతో వసూళ్లు చేస్తున్న డబ్బు ఎవరి ఖాతాలో జమ అవుతుందో...? ఎంత జమ అవుతుందో...? లోగుట్టు ఏమైనా జమ అవుతుందో...? అన్న విషయాలు కూడా కూటమి ప్రభుత్వం ఆరా తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ కూటమి ప్రభుత్వం ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం కు వెళ్లే భక్తుల నుండి అటవీ శాఖ అధికారులు టికెట్ల ధరలు పెంచి వసూలు చేస్తున్న విషయంపై దృష్టి సారించి భక్తులకు ఇక్కట్లు లేకుండా టికెట్టు ధరలను తగ్గించాలని భక్తులు కోరుతున్నారు. అదేవిధంగా శ్రీశైల దేవస్థానం లోనే ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం టికెట్లు అందరికీ దొరికే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని భక్తులు కోరుతున్నారు.

## పశువుల ఆరోగ్యానికి ఉచిత వైద్య శిబిరం..



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 29, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిదిలోని కడివెళ్ల గ్రామంలో పశుసంవర్ధక రైతులకు సహాయంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పశువైద్య అధికారి కే మంజుల ప్రభాతవార్తకు ఆదివారం తెలియజేశారు. ఈ శిబిరం సోమవారం ఉదయం 8 గంటల నుండి గ్రామంలోని శివాలయం వద్ద నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రత్యేకంగా పశువైద్య శిబిరానికి నిపుణులైన పశువైద్యులు ఆదోని డివిజన్ పశువైద్య డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమణయ్య, పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యం ఆచారి, పశువైద్య అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ అశోక్ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. ఈ శిబిరంలో పశువుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివిధ రకాల అనారోగ్య సమస్యలకు చికిత్స అందించబడుతుంది. కట్టిన మరియు కట్టని పశువులను పరిశీలించి, రైతులకు తగిన సూచనలు ఇవ్వబడతాయి. అలాగే అవసరమైన మందులు ఉచితంగా అందించబడటంతో పాటు దూడలకు నట్టల మందు కూడా వేయబడుతుందని అన్నారు. గ్రామంలోని రైతులు తమ గేదెలు, ఎద్దులు, ఆవులు, దూడలను తీసుకుని వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అలాగే శిబిరానికి హాజరయ్యే రైతులు ఆధార్ కార్డు మరియు సెల్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని డాక్టర్ కే మంజుల సూచించారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడడానికే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు

– మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



**నంద్యాల, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధిః** తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు మార్చి 29 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా నంద్యాల తులసివనంలో ఉన్న భూమా బ్రహ్మానందరెడ్డి గారి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శ్రీనివాససెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీగా బయలుదేరి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తెలుగువారి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేవిధంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని పార్టీనిన స్థాపించిన కొద్దికాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పొంది అధికారంలోకి రావడం గొప్పతనమని చెప్పారు. పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తిచేసుకొని భారతదేశంలో అత్యధిక కార్యకర్తలతో నిలిచిన ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకం వల్లే నేటికి ఇది బలమైన ప్రాంతీయ పార్టీగా కొనసాగుతుందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పార్టీని విజయవంతంగా నడిపిసుతన్నారని కొనియాడారు. యువతకు దిక్సూచిగా నిలుస్తు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తున్న నారా లోకేష్ కృషిని అభినందించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి దిశగా పలు కీలక కార్య క్రమాలు చేపడుతూ పరిశ్రమలు,పెట్టబడులు, సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో ప్రజలకు నమ్మకాన్ని కల్పిసో్తందన్నారు. అసెంబ్లీలో అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటిస్తు తీర్మానం చేయడం ద్వారా రాష్ట్రానికి స్పష్టమైన దిశా నిర్దేశం ఇచ్చిందన్నారు. చివరగా



తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నంద్యాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుని కలిసిన మాజీ ఎన్ఆర్ఐ



**ఆలూరు, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనువాసును అమరావతిలో ఆయన నివాసంలో వైకుంఠం వీర అభిమాని మాజీ ఎన్ఆర్ఐ వెంకట్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం జరిగిన పార్టీ అధ్యక్షుడుకి ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ స్థితిగతుల గురించి చర్చించి నట్లు తెలిసింది. వెంకట్ మాట్లాడుతు ఆలూరు నియోజకవర్గంలో వైకుంఠం జ్యోతి అభివృద్ధిలో దూసుకుపోతోందని, అలూరు అంటే వైకుంఠం అని నిరంతరం అభివృద్ధి కోసం తపిస్తు అలాగే కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నట్లుగా అధ్యక్షుడకి వివరించినట్లు ఆయన తెలిపారు.

## తెలుగువాడి ఆత్మగౌరవం తెలుగుదేశం పార్టీ



**వెలుగోడు, మార్చి 29,ప్రభాతవార్త:** తెలుగువాడి ఆత్మగౌరవం తెలుగుదేశం పార్టీ అని ఆత్మకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం వెలుగోడు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి మండల అధ్యక్షుడు మొల్ల అబ్దుల్‌కలాం పూలమాలలు వేసి నివాళీలు అర్పించగా, పార్టీ జెండాను మాజీ ఎంపిపి ఎల్లాల కృష్ణుడు ఆవిష్కారించి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. వారు టిడిపి ఆవిర్భావం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అసార్ వజీర్, రహిమాన్, సిపిఎం హుస్సేన్, సర్ఫరాజ్ ఖాన్, ఇంతియాజ్, సయ్యద్, ఎన్.వి.కృష్ణారెడ్డి, సంజీవరాయ ప్రసాద్ పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన టిడిపి



**తుగ్గలి, మార్చి 29,ప్రభాతవార్త:** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపచానికి చాటి చెప్పినది తెలుగుదేశం పార్టీయునని ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తుగ్గలిలో పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు అధ్వర్యంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు,తిమ్మయ్య చౌదరి తోపాటు పలువురు టిడిపి నాయకులు 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని జొన్నగిరి, బాటతాండ, ఉప్పర్లపల్లి, రాంపురం పలు గ్రామాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతు టిడిపి పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, కార్యకర్తలే టిడిపికి పునాదిరాళ్లని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని తెలిపారు. మాజీ ఎంపిపి బాస్కర్, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, బర్మా వీరేష్, బీసీసెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, మైనార్టీ నాయకులు అల్లాబకాష్, వెంకటరాముడు, మద్దిలేటి, మల్లయ్య, చంద్రన్న, అశోక్, రామునాయక్, సొసైటి చైర్మన్ అప్పవేణు, శ్రీనివాస్‌గౌడ్, ఓబులేషు, బాలన్న, మిద్దెరవి, జయరాముడు, హోటల్ మల్లి, పెద్ద తిమ్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా 44వ ఆవిర్భావ దినోత్సవం



**ఆస్పరి, మార్చి 29,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో ఆదివారం మాజీ ఎంపిటిసి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో తెదేపా 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు.ఆయన మాట్లాడుతు తెలుగువారి ఆత్మగౌరవం కోసమే 1982లో తెలుగుదేశం పార్టీ పెట్టిన ఘనుడు స్వర్గీయ నందమూరి తారక రామరావు అని గుర్తు చేశారు. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్ళు అని నినదించిన ఎన్టీఆర్ స్పూర్తితో పేద ప్రజలకు తెదేపా అండగా నిలిచిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా గుర్తింపు తెచ్చి దేవానికి పరిచయం చేసిన పార్టీ టిడిపి అని ఆయన కొనియాడారు. టిడిపి మండల కార్యదర్శి శేషాద్రినాయుడు, ఎంపిటిసి సభ్యుడు నరసప్ప, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, శ్రీనివాసగౌడ్, సొసైటి డైరెక్టర్ సంజన్న, పోటో వీరేష్, టిడిపి యూత్ ప్రసిడెంట్ రఘుయాదవ్, నారాయణ, శ్రీనువాసులు, సోమలింగం, సుదర్శన్, నాగేంద్ర, కట్టెల ప్రకాష్,. రవి, ఎడ్రి శ్రీను, ఉపేంద్ర పాల్గొన్నారు.

## వైద్య శిబిరంతో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు..



**కోసిగి, మార్చి 29, ప్రభాతవార్త :** కోసిగిలోని ఆర్యవైశ్య సంఘం సహకారంతో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడం జరుగుతోందని ప్రముఖ వైద్యులు హరిష్ కష్యప్, డాక్టర్ రమణి, దుర్గా అనుషాలు అన్నారు. ఆదివారం కోసిగిలోని ఆర్యవైశ్య కమ్యూనిటి హాలు నందు కోసిగి ప్రజలకుఉచితంగా వైద్య శిబిరంను ఏర్పాటు చేసారు..ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇల్లూరు శ్రీనివాసులు శెట్టిసహకారంతో ఆదోని దేవి నర్సింగ్ హోం వైద్యులు ఈ ఉచిత శిబిరంను ఏర్పాటు చేసారు..ఈ వైద్య శిబిరంలో గర్భిణీ స్త్రీలకు, పెద్దలకు, చిన్నపిల్లలకు వివిధ రోగాల బారిన పడిన వారికి ఈ వైద్య శిబిరంలో ఉచితంగా సేవలను అందించడం జరుగుతుందనా్నరు.ఇందులో బిపి, సుగర్, తలనొప్పి, పక్షవాతం, అస్తామ, కీలువాపులు, కామెర్లు, థైరాయిడ్‌లతో పాటు స్త్రీలకు సంబందించిన వివిధ వ్యాధులను పరీక్షించినట్లు తెలిపారు.. కాగా ఏవైన పెద్ద ఆపరేషన్‌లు ఉంటే మంచి వైద్యశాలలకు రెఫర్ చేస్తామనా్నరు.. చిన్నపాటివిఉంటే తామే ఉచితంగా పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు..

## టీడీపీతోనే బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి



**హొలహర్వి, మార్చి 29, ప్రభాతవార్త;** టీడీపీతోనే బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని టీడీపీ మండల కన్వీనర్ శ్రీధర్ పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలకేంద్రమైన హొలహర్విలో టీడీపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు పేదల సంక్షేమమే ల్యోంగా ఎన్నో గొప్ప పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. సామాన్యులను చట్ట సభలకు పంపిన పార్టీ టీడీపీనేనని ఆయన తెలిపారు. టీడీపీ తెచ్చిన విద్యుత్ సంస్కరణలు అనేక రాష్ట్రాలకు మోడల్‌గా మారాయని తెలిపారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి, చింతకుంట సొసైటీ చైర్మన్ ప్రకాష్, టీడీపీ నాయకులు యల్లప్ప, లింగమల్లప్ప, డీపీ గాదిలింగప్ప, మీసాల పంపాపతి, సోమశేఖర్ పాల్గొన్నారు.

## బండలాగుడుపోటీలకు తన వంతు సహాయం చేస్తా



**డోన్, మార్చి 29, ప్రభాతవార్త :** డోన్ మండలంలోని బండలాగుడు పోటీలకు తన వంతు సహాయసకరాలుఅందిస్తానని పారిశ్రామిక వేత్త శీలం రామాంజనేయులు పేర్కొన్నారు ఆదివారం మండల పరిధిలోని వెంకట్ నాయన పల్లి గ్రామంలో బండలాగుడు పోటీలను ప్రారంభించి మొదటి బహుమతి కింద గెలుపొందిన విజేతలకు 50 వేల రూపాయలు అందజేసినట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు ఇలా కార్యక్రమాలకు సహకారం అందించడంలో తనకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రామాంజనేయులు అభినందించారు.

## తెలుగువాడి ఆత్మగౌరవం కోసం పుట్టుకొచ్చిందే టిడిపి



**చాగలమర్రి, మార్చి 29, ప్రభాతవార్త :** తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం పుట్టుకొచ్చినదే తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎంఎస్ సంసర్బాష పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మహబూబ్ థియేటర్ వద్దన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లో కార్మిక శ్రామిక రైతు కూలీ రైతు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపిస్తారన్నారు. 44 సంవత్సరాలుగా దిగ్విజయంగా తిరుగులేని శక్తిగా ఎదిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజా శ్రేయస్ కోసమే పాటుపడే పార్టీగా నిలిచిందన్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ ఆదేశాల తో తెలుగుదేశం పార్టీ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఈరోజు పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింద అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కోసం భూమా కుటుంబం గెలుపు కోసం ప్రతి కార్యకర్త నాయకుడు పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, కొలిమి హుస్సేన్ వల్లి,కొలిమిషరీఫ్, రాష్ట్ర మాంస అభివృద్ధి డైరెక్టర్ అజీమ్, పట్టణ అధ్యక్షుడు మోలాలి, ప్రధాన కార్యదర్శి అనిప్, నాయకులు రాజేంద్ర, బారిక్ చామల్, ప్రతాప్, కామిశెట్టి రమేష్, పెద్దవంగలి ప్రసాద్, నాయకులు కార్యకర్తలు కవితలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవస్థానం అభివృద్ధికి రూ. 50,000 విరాళం



**బనగానపల్లె, మార్చి29, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కోసం భక్తులు ఉదారంగా విరాళం అందజేశారు. నంద్యాల పట్టణానికి చెందిన కీ.శే. జమ్ములమడుగు రాముడు గారి ధర్మపత్నీ శ్రీమతి రాధ గారి కుమారులు ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ. 50,516/లను విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్బంగా దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కోవెలకుంట్ల కోఅపకేటివ్ బ్యాంకులో మహిళలకు ప్రత్యేక డిపాజిట్ పథకాలు





**కోవెలకుంట్ల, మార్చి 29, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల కోఅపరెటివ్ బ్యాంకులో అంతర్‌జాతీయ మహిళా దినోత్సవము సందర్భముగా మహిళలకు ప్రత్యేక డిపాజిట్ పథకము అమలులోకి తెచ్చామని బ్యాంకు చైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు ప్రకటించారు. అదివారము స్థానిక కోవెలకుంట్ల కోఅపరెటివ్ బ్యాంకు నందు మహజన సభ బ్యాంకు సిఈఓ కృష్ణమూర్తి అద్యక్షతన నిర్వహించారు.ముందుగా బ్యాంకు వ్యవస్థాపకుడు సముద్రాల నారాయణ శెట్టి(భీమయ్య)విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. అంతకు ముందు బ్యాంకు సిబ్బందితో పాటు డైరెక్టర్లు సమవేషము చైర్మన్ సార్థ్యములో నిర్వహించారు. అనంతరము వాసవి కళ్యాణ మండపములో మహ సభ నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ మా తండ్రి గారు ఒక నాడు చిన్న మొత్తంతో ఈ బ్యాంకు ప్రారంబించారు. నేడు ఇది డైరెక్టర్లు, ఖాతాదారుల సహకారముతో కోట్లు టనోవర్‌లోకి వచ్చిందన్నారు. ఈ విజయం మనందరిదని అయన చెప్పారు. అలాగే ఒక బ్యాంకుతో పాటు నేడు నంద్యాల రెండు ,బేతంచెర్లతో ఒక బ్రాంచీ మొత్తం మూడు బ్రాంచీలు కూడా నడుస్తున్నాయని చెప్పారు. అలాగే ప్రస్తుతము రిజర్వు బ్యాంకు నిబందనలకు అనుగుణము నడుపుతున్నామన్నారుఈ ఏడాది ప్రపంచ మహిళా దినోత్సవమును పురస్కరించుకుని మహిళా ప్రత్యేక డిపాజిట్ పథకాని అమలు చేస్తున్నామని చెప్పారు. అందులోబాగంగా సాదారణ మహిళలకు 7.75 శాతము వడ్డీ సీనియర్ సిటిజన్ మహిళలకు 8.25 శాతమొ వడ్డీ రేటును అందిస్తున్నామని చెప్పారు. అనంతరము బ్యాంకు పరిదిలోని ఉండే మూడు బ్రాంచీలు. మెయిన్ బ్యాంకు లావాదేవీలపై బ్యాంకుల సీఈఓ కృష్ణమూర్తి నివేదిక సమర్పించారు. 300 సభ్యులతో పాటు బ్రాంచీల సెక్రటరీలు, మెయిన్ బ్యాంకు చెక్రటరీ వికీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంత్రాలయం, మార్చి 29, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఆదివారం టీడీపీ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టీడీపీ పార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రలయం నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణే ఏసి నాయకులు మాట్లాడారు. టీడీపీ సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణ ఇన్‌చార్జి వరదరాజు, మండల కార్యదర్శి కె.నరసింహులు, ఎంపీటీసీ వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ డీసీ తిమ్మప్ప, చైర్మన్ నరసింహులు, రఘు, శివ, సిద్ధు, రాజు, రవి, వీరభద్ర పాల్గొన్నారు.

## వృషభరాజముల బలప్రదర్శన పోటీలు

: ప్రారంభించిన జెడ్పీటిసి పుల్యాల దివ్య



**పగిడ్యాల, మార్చి 29,ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠవాల క్రీడామైదానంలో ఆదివారం సాయంత్రం 6పళ్ళ వృషభరాజముల బలప్రదర్శన పోటీలను జెడ్పీటిసి పుల్యాల దివ్య ప్రారంభించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం వృషభరాజముల బలప్రదర్శన పోటీలను ప్రారంభించడం అనవాయితీగా కొనసాగుతుంది. గ్రామరైతు కమిటీ సభ్యులు దామోదరెడ్డి, పెద్దిరెడ్డి భాస్కరెడ్డి, రాయపు వెంకటరామిరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరెడ్డి, అదేవిధంగా పుల్యాల రాజశేఖరెడ్డి, పల్లె రామేశ్వరెడ్డి, గ్రామపెద్దలు రైతులు పాల్గొన్నారు. వృషభరాజములు బలప్రదర్శన చేస్తున్న నేపథ్యంలో జనం కేరింతలతో జెడ్పీపాఠశాల సమీప ప్రదేశం మార్మురమోగిపోయింది.

## ఘనంగా 44వ టిడిపి ఆవిర్భావదినోత్సవం



**పగిడ్యాల, మార్చి 29,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో తెలుగుదేశంపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో పగిడ్యాల సింగిల్ విండో అధ్యక్షుడు బొగ్గుల దామోదరెడ్డి, టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పగిడ్యాల బస్టాండులో 44వ టిడిపి ఆవిర్భావదినోత్సవం నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని లక్ష్మాపురంలో టిడిపి నాయకులు మద్దిలేటిగౌడు, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, భూషిగౌడు, అయ్యన్న, సిఎం సమీన్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావదినోత్సవం నిర్వహించారు. మండల పరిధిలోని పడమర ప్రాతకోటలో మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, సర్ప ంచ్ పిట్టల శేషమ్మ జిల్లా కార్యదర్శి సగినేల రమణ ఆధ్వర్యంలో టిడిపి 44వ ఆవిర్భావదినోత్సవం ఘనంగా నిర్వహించారు. తలారి శ్రీనివాసులు నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పరిధిలోని ముచ్చుమర్రిలో కాటం వెంకట్రామిరెడ్డి టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావదినోత్సవం నిర్వహించారు. మండల పరిధిలో 44వ టిడిపి పార్టీ ఆవిర్భావదినోత్సవం ఘనంగా నిర్వహించారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**క్రిష్ణగిరి, మార్చి29,ప్రభాతవార్త :** మండల పరిదిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన గ్రామ వైసీపీ నాయకుడు పోతుగల్లు భాషా కుమారుడు నిఫా వేడుకలు కడప పట్టణంలో జరుగుచుండగా ఆదివారం రోజు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, క్రిష్ణగిరి మండల యం.పి.పి కంగాటి వెంకట్రామిరెడ్డి మండల నాయకులతో కలిసి పాల్గోని వధూవరులను ఆశీర్వదించారు.వివాహానికి ముందు కడప పట్టణంలోని ప్రసిద్ధి గాంచిన అమీర్‌పీర్ దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.రాష్ట్రప్రజల శ్రేయస్సు, రాష్ట్రభివృద్ది కోసం పార్ధనలు చేశారు.వివాహ వేడుకలకు హజరైనందుకు మాజీ ఎమ్మెల్యేకు, యం.పి.పికి పోతుగల్లు బాషా వారికి అభినందనలు తెలియజేశారు. మండల వైసీపీ నాయకులు పోతుగల్లు సర్పంచు వెంకటేశు, సుబ్బారెడ్డి, యం.పి.టి.సి సుధాకర్ పాల్గోన్నారు.

## ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం..!



**కొత్తపల్లి, మార్చి 29, ప్రభాతవార్తః** ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం అనే నినాదంతో టీడీపీ పార్టీ అవిర్భవించిందని మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్ అన్నారు. వారు ఆదివారం కొత్తపల్లి మండలంలో అయా గ్రామాల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో టీడీపీ 44వ అవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అయా గ్రామాల్లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టీడీపీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్‌చేశారు. వారు మాట్లాడుతూ 1982 మార్చి 29న స్వర్గీయ ఎన్టీరామరావు పార్టీని స్థాపించారన్నారు. నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగిస్తు ప్రజాసేవలో ముందుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల కేంద్రం కొత్తపల్లిలో టిడిపి సీనియర్ నాయకులు నాగేషు యాదవ్, రామచంద్రారెడ్డి, చిన్న పుల్లారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ 44వ అవిర్భావ దినోత్సవ సందర్బంగా కేక్ కట్‌చేసి వైద్యశాలలో ఉన్న రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. కొత్తపల్లి మండల సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డిని ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించారు. మండల కో క్లస్టర్ ఇంచార్జీ అమర్నాథ్ యాదవ్, జీఎండి రఫీ, జహరుల్లా, పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు



**తుగ్గలి, మార్చి 29,ప్రభాతవార్త:** ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యువత బెట్టింగ్‌ల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్ హెచ్చరించారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు యువత పెడదారి పట్టకుండా తమ భవిషత్తుపై దృష్టిసారించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులు కష్టపడి సంపాధజంచిన డబ్బును పోగొట్టుకోవడమే కాకుండా బంగారు భవిషత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.బెట్టింగ్ వ్యసనం వలన అప్పులపాలై మానసిక ఒత్తిడికి లోనై చివరకు నేర ప్రవృత్తి వైపు మళ్లే ప్రమాదం ఉందన్నారు. గ్రామాల్లో గాని పట్టణ ప్రాంతాల్లో బెట్టింగ్ నిర్వహించే ముఠాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సి.ఐ.తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, వారి అలవాట్లపై దృష్టిసారించాలన్నారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు పోలీసులకు సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## ఘనంగా టీడీపీ పార్టీ ఆవిర్భావదినోత్సవం వేడుకలు



**గోనెగండ్ల, మార్చి 29, ప్రభాతవార్త :** అణగారిన పేదల కోసం టీడీపీ పార్టీని దివగంతనేత మాజీ సీఎం ఎన్‌టీ రామారావు స్థాపించారని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు బాస్కర్ల చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ్ల టీడీపీ కార్యాలయ ంలో పార్టీ ఆవిర్భాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దివంగతనేత మాజీ సీఎం ఎన్‌టీఆర్. దివగంత నేత మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ నేటికి టీడీపీ పార్టీ ఆవిర్భావించి 43 ఏళ్ల పూర్తి అయిందని 44 ఏళ్లలో అడుగుపెట్టినట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ జెండాను నాయకులు ఎగురవేశారు. మండల టీడీపీ నాయకులు తిరుపతయ్యానాయుడు, బేతాల బడేసా, నజీర్‌సాహెబ్, మహాల్ రహంతుల్లా, నూర అహ్మద్, రామాంజినేయులు, సర్పంచ్ హైమావతి, చంద్రశేఖర్, అక్బర్‌వలి, భారతం రహంతుల్లా, ఫక్రుద్దిన్, తెలుగు యువత ఐరన్‌బండ బాషా, రాంపురం రఫిక్ పాల్గొన్నారు.

**ఎన్‌టీఆర్ బీసీల అంబేద్కర్ ః రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ.**



టీడీపీ వ్యవస్థపకులు దివంగత నేత మాజీ సీఎం ఎన్‌టీ రామరావు బీసీ అంబేద్కర్ అని రాష్ట్ర కురువ కార్పొరేషన్‌డైరెక్టర్ రామకృష్ణ అన్నారు. ఆదివారం 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాజులదిన్నె గ్రామంలో పార్టీ జెండాను ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీను గుర్తించి మంచి ఉన్నతస్థానం ఇచ్చిన గొప్పవ్యక్తి ఒక ఎన్‌టీఆర్ మాత్రమే నని ఆయన బీసీలకు అంబేద్కర్ అని ఆయన అన్నారు. మాజీ ఎంపీపీ హనుమంతు, మార్కెట్ యార్డు డైరెక్టర్ ప్రభాకర్‌నాయుడు, మాజీ సర్పంచ్ సంజన్న, యాకోబు, గ్రామ అధ్యక్షుడు చంద్ర, గాజులదిన్నె చేపల సంఘంఅధ్యక్షుడు రంగస్వామి,శ్రీనివాసులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పత్తికొండ, మార్చి 29,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం స్థానిక సుంకం గేట్, తేరుబజార్ నందు పార్టీ జెండాను ఆవిష్కారించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం అన్న ఎన్టీఆర్ గర్జించిన రోజు అని, దేశ రాజకీయాలపై ప్రభావం చూపిన ప్రాంతీయ పార్టీ టిడిపి అని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో రాజధాని ఎక్కడ అంటే పేరు చెప్పే పరిస్తితి లేదని, మార్చి 29 అనేది సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు, నాలుగుదశాబ్దాలు దాటి ఇప్పుడు 44 ఏళ్ల తెలుగవాడి గొంతుకగా టిడిపి ప్రస్థానం కొనసాగుతుందన్నారు.టిడిపి సీనియర్‌నాయకులను, పార్టీ కోసం నిరంతరం కృషిచేస్తున్న కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరత లేదు.. వినియోగదారులు సంయనంపాటించాలి

– జియింట్ కలెక్టర్ కార్తీక్

**నంద్యాల హాస్పటల్, మార్చి 29,ప్రభాతవార్త:** జిల్లాలో గ్యాస్ కొరత ఉందని అపోహాలను నమ్మవద్దని వినియోగదారులకు అందరికి అందుతుందని కొంత సంయనమం పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్ల వద్ద తగినంత గ్యాస నిల్వలు ఉన్నాయని ఎవరు ఆంధోళనకు గురికావలసిన అవసరం లేదన్నారు. బుకింగ్ చేసుకున్న డెమెస్టిక్ గ్యాస్ ఇంటి వద్దకే వచ్చి డెలివరీ చేస్తారని తెలిపారు. జిల్లా గృహ అవసరాలకు సంభంధించిన గ్యాస్ ఏజెన్సీ వారు వంట గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇండెంట్ ప్రకారంకంపెనీలు గ్యాస్ సరఫరా చేస్తున్నాయని, ఎటువంటి అనుమతులు లేకుండా గ్యాస్ సిలెండర్లు నిల్వచేసి బ్లాక్ మార్కెట్ తరలిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ఒక సిలెండర్ బుక్ చేసుకున్నాక 25 రోజులు వ్యవదిలో గ్రామాలకు 45 రోజులు అవుతుందని ఆయన తెలిపారు. గ్యాస్ వినియోగదారులు డెలివరీ సమయంలో డెలివరీ బాయ్స్‌కు బిల్లుకు మించి ఎలాంటి నగదు ఇవ్వవద్దన్నారు.

## విప్లవాత్మక రాజకీయాలకు నాంది టిడిపి

– తెలుగునాట ఎన్నో సంచనల నిర్ణయాలు – విద్యావంతులు, దళితులు, బీసీలకు ప్రాదాన్యత



**పత్తికొండ, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాలను ఆదివారం మండల పరిదిలోని నలకదొడ్డి గ్రామంలో ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్‌కుమార్. టిడిపి తెలుగు యువత అధికార ప్రతినిది బత్తిన లోక్‌నాథ్ ఆదేశాలు మేరకు నలకదొడ్డి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి 44వ అవిర్భావ దినోత్సవం సంధర్బంగా గ్రామంలో టిడిపి జెండా ఎగురవేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు చరిత్రలో ఒక ప్రాంతీయ పార్టీ నాలుగున్నర దశాబ్దాలు ప్రయాణం అంటే ఓ సంచలమన్నారు. అందులోను దాదాపు సగం కాలం 21 ఏళ్ల ప్రతిపక్షంలోనే ఉండి 2009-2014 వరకు ప్రతిపక్షంలో ఉండడటం మరో సవాల్, ఐదేళ్ల అధికారంలో ఉన్న జగన్ టిడిపిని నామరూపాలు లేకుండా చేసేందుకు చేయని ప్రయత్నాలు అంటూ లేవని వారు తెలిపారు. పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కేఈ కుటుంబంతోనే సాధ్యం అయిందని వారు కొనియాడారు. టిడిపి నాయకులు రఘుశేఖర్, బత్తిని హరివర్ధన్, దేశాయి శ్రీనువాసులు, కురాకుల రామాంజనేయులు, బోయ దశరథ, రామలింగప్ప, బత్తిన మల్లికార్జున, లక్ష్మిరెడ్డి, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే శివయోగి శ్రీసిద్ధరామేశ్వరుడు

– నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం – జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**ఆస్పరి, మార్చి 29, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిన్నహోతూరు గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఆరాధ్య దేవుడిగా వెలుగొందుతున్న శ్రీశివయోగి సిద్ధ రామేశ్వరస్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ఇటినా మంజునాథ్, సర్పంచ్ హరికృష్ణ, ఎంపిటిసి మౌనిక, గ్రామ పెద్దలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఈ నెల 30 నుండి ఏప్రిల్ 4వ తేదీ శనివారం వరకు జరిగే సిద్ధరామేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు ఆలయాన్ని విధ్యుత్ దీపాలతో సందరాతి సుందరంగా అలంకరించారు. ఈ ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. 30వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆలయంలో గంగపూజ. ఆకు పూజ, మహ మంగళహరతి, తదితర పూజా కార్యక్రమం నిర్వహించి సాయంత్రం నందికొలు, సేవ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 2న గురువారం ఉదయం ఆలయంలో స్వామి వారికి గంగపూజ, ఆకు పూజ,కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహామంగళాహరతి తదితరు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6.25 మహారథోత్సవం జరుగును. 3న స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు,4న ఉదయం 9గంటలకు పార్వతీపరమేశ్వరుల కల్యాణం, కుంకుమ, బుక్కుపిండి ఆట పెళ్లిపాటలు, పార్వతిదేవి అలుగుట, శ్రీవీరభద్ర కలగం తదితర కార్యక్రమాలు జరుగును. 11 గంటలకు పార్వతిపరమేశ్వరుల పల్లకి, నందికోటు సేవ వీరభద్రుడు సకల బీరుదావాలతో గ్రామ భక్తులు పురవీధులలో చిన్నపెద్ద తేడాలేకుండా ఆనందోత్సవంతో అందరు కలిసిమెలిసి ఐక్యభావంతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా ఆటలాడుకుంటూ శ్రీవీరభద్రస్వామి దేవాలయం వరకు వెళ్ళి అక్కడ మంగళహరతి చేసుకొని వసంతోత్సవ కార్యక్రమం ముగించారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి హెడ్‌కానిస్టేబుల్ రామాంజనేయులు ఆధ్వర్యంలో భంధోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీశైలం నీటిముంపు భాధితుల హామీని నెరవేర్చాలి



**నందికొట్కూరు, మార్చి 29,ప్రభాతవార్త:** అందరికి వెలుగు నిచ్చేందుకు సర్వస్వం కోల్పోయిన నీటి ముంపు భాధితులకు ప్రభుత్వం ఇచ్చిన 98 జీవో ప్రకారం వెంటనే పరిస్కారించాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గత కొద్ది రోజులుగా 98 జీవో నీటి ముంపు భాధితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు 1983లో అప్పటి సి.ఎం. నందమూరి తారకరామారావు ముంపు భాధితులను ఆదుకోవడానికి జీవో నెం.98 ను జారీ చేశారని ఇందులో బాగంగా ఇప్పటి వరకు కేవలం 980 మందికి మాత్రమే అవకావాలు కల్పించారని ఇంకా 750 మంది అర్హులైన భాధితులు ఉద్యోగాల కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారని కావున ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి వెంటనే న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నీటి ముంపు భాధితులు ఎస్.జయన్న, రాజారావు, లక్ష్మినారాయణ, కిరణ్, బి.నాగేంద్ర,, వెంకటరమణ పాల్గొన్నారు.

04 page 30_04 page 30.qxd 29-03-2026 PM 10:47 Page 1



# మరొకరు.. బహిష్కరణ..!

**: మొత్తం 9 మందిపై చర్యలు**
**: రౌడీషీటర్లపై నిరంతర పర్యవేక్షణ**



**కర్నూలు, మార్చి 29, ప్రభాతవార్త :**
జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒకరి పై జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం తెలిపారు. జిల్లా బహిష్కరణకు గురైన వ్యక్తి కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు మండలం బుధవారపేటకు చెందిన పోలిశెట్టి అశోక్‌గా గుర్తించారు. ఈ వ్యక్తిపై రౌడీషీట్ నెంబర్ 340 నమోదై ఉండగా, గతంలో హత్యల వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నట్లు గుర్తించారు. పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉండటంతో పాటు, అనేకసార్లు రిమాండ్‌కు వెళ్లినప్పటికీ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే అవకాశం ఉన్నందున చట్టపరమైన నిబంధనల ప్రకారం జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రతిపాదనల మేరకు క్రిమినల్ రికార్డులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన తొమ్మిది మంది పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా బహిష్కరణకు గురైన వారి వివరాలు : వద్దే రామాంజనేయులు పటాన్ ఇమ్రాన్ ఖాన్ వద్దే తులసి కుమార్ వద్దే రేవంత్ కుమార్ వద్దే శివ కుమార్ మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు కుర్వ మధు అలియాస్ పుందుకూర మధు మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్ మధు పోలిశెట్టి అశోక్ జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని, అరాచక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతంగా జీవించే వాతావరణాన్ని కాపాడేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, చెడు నడత కలిగిన మరికొంతమంది పేర్లు కూడా జిల్లా బహిష్కరణ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.





# అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**: విద్య, ఆరోగ్యం, ఆహారంపై ప్రత్యేక దృష్టి. ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం (దాసు).**



**ఆదోని మార్చి 29 ప్రభాతవార్త :**
ప్రభుత్వం అందిస్తున్న విద్యా, వసతి, ఆరోగ్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం విద్యార్థులను ప్రోత్సహించారు. ఆదివారం ఆదోని మండలం అరెకల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం బాలికల వసతి గృహాన్ని ఎస్సీ కమిషన్ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ.. రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు జరుగుతున్నాయా? వసతులు సక్రమంగా ఉన్నాయా? అధ్యాపకులు పాఠాలు అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారా? అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా, వసతి గృహంలో అందిస్తున్న భోజనంపై కూడా విచారణ చేసి, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అని పరిశీలించారు. భోజన హాల్, వంటగది, స్టోర్ రూమ్‌లను స్వయంగా తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మేకల భిక్షం, ప్రతి విద్యార్థి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీ అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తిగా అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) చేయడం ద్వారా వారికి ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ వెంకట రాముడు, ప్రిన్సిపల్ ఉమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని శాశ్వత పార్టీగా నిలిపిన ఎన్టీఆర్..!

**: విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మారం సుబ్బారెడ్డి**



**డోన్ మార్చి 29 ప్రభాతవార్త :**
దివంగత నేత నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని శాశ్వత పార్టీగా నిలిపిన వ్యక్తిగా చిరస్థాయిలో నిలిచారని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మారం సుబ్బారెడ్డి పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని తన కార్యాలయం నందు దివంగత నేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 29న పార్టీని స్థాపించి రాష్ట్ర ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన సంవత్సరంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను చేజిక్కించుకున్న వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు ఆయన అడుగుజాడల్లోనే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుస్తూ రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గంగపుత్ర రాష్ట్ర డైరెక్టర్ ప్రజా వైద్యశాల మల్లికార్జున సీఎం శీను హరి రాఘవేంద్ర గౌడ్ గంధం శీను వద్దే శీను యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి ఎర్రి స్వామి గౌడ్ చిన్న కాంతు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి సీనియర్ నేతకు ఘన సన్మానం ..

**: బసలదొడ్డి ఈరన్నను సన్మానించిన బిటి నాయుడు గుడిసె కృష్ణ మ్మ**



**పెద్దకడబూరు మార్చి 29 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా పెద్దకడబూరు మండలానికి చెందిన టిడిపి సీనియర్ నేత మాజీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్నను ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఎమ్మెల్సీ బీటి నాయుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి బసలదొడ్డి ఈరన్న ఒకే పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎంతో సేవ చేశాడని కొనియాడారు పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కూడా కార్యకర్తలకు అండగా ఉంటూ టిడిపి అభివృద్ధి కోసం పనిచేయడం అభినందనీయమన్నారు అనంతరం ఎన్టీఆర్ ఫోటో అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఒంగోలు గిత్తలకు పూర్వవైభవం.. ఎమ్మెల్యే గిత్త



**జూపాడుబంగ్లా, మార్చి 29, ప్రభాతవార్త :**
పౌరుషానికి మారురైన ఒంగోలు గిత్తలు ప్రకాశం జిల్లాకు సొంతమని, గత పాలకుల నిర్లక్ష్యంతో వీటి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటికి పూర్వ వైభవం తెచ్చేందుకు చర్యలు చేపట్టిందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలంలోని తూడిచెర్ల గ్రామంలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు జాతి పశువు అంటనే రాజసానికి మారుపేరని, వ్యవసాయానికి,నాణ్యమైన పాల ఉత్పత్తికి ఈ జాతి పశువులకు ప్రత్యేక గుర్తింపుందన్నారు. చారిత్రాత్మకమైన గుర్తింపు ఉన్న ఈ జాతి పునరుజ్జీవానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల మద్దిలేటి, టిడిపి క్లష్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వరరెడ్డి, సొసైటీ చైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, ఎస్ఐ మల్లికార్జున, నాయకులు దొడ్డా సుధాకర్, బొంతల పద్మనాభయ్య, బాలక ృష్ణుడు, నరసింహుడు, పద్మనాభయ్య, తెలుగు లక్ష్మయ్య, హనుమంతు, సాయిబాబా, రవియాదవ్, వేణుగోపాల్ రెడ్డి, ప్రదీఫ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కూడు, గుడ్డ, గూడు కల్పించింది టీడీపీ పార్టీనే..

**- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, మార్చి 29, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు మొట్టమొదటగా కూడు, గుడ్డ, గూడు కల్పించిన ఘనత టీడీపీ పార్టీకే దక్కుతుందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో 44వ టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ టీడీపీ పార్టీని స్థాపించి 44వ సంవత్సరాలు కావడం మన అందరికీ గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలను గుర్తించి కూడు అందించాలనే ల్యోంతో కేవలం రూ.2 కిలో బియ్యం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉచితంగా జనతా వస్త్రాలను అందించి గుడ్డ అందించారన్నారు. ఇళ్లు లేని వారిని గుర్తించి ఉచితంగా ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. సుధీర్ఘకాలంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ నిలబడిందన్నారు. ఇన్ని సంవత్సరాలు పార్టీ ప్రజల్లో ఆదరణ పొంది ఉందంటే కార్యకర్తల నిబద్ధతే కారణమన్నారు. అనంతరం సీనియర్ టీడీపీ కార్యకర్తలను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తరలివచ్చిన కార్యకర్తలకు రాఘవేంద్రరెడ్డి స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, సురేష్‌నాయుడు, అడివప్పగౌడ్, చావడి వెంకటేష్, లక్ష్మయ్య, సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, మంత్రాలయం పట్టణ అధ్యక్షులు వరదరాజులు, మండల కార్యదర్శి నరసింహా, ఎంపీటీసీ వెంకటేష్, ఎస్ఎంసీ చైర్మన్ నాథనియేలు, డీసీ తిమ్మప్ప, గుడిసె రాజన్న, శివ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విష కూటమిలా మారింది : మాజీ మంత్రి



**కర్నూలు అర్బన్ మార్చి 29 ప్రభాతవార్త :**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను విభజించి పాలిస్తున్నదని మాజీ మంత్రి మూలింటి మారెప్ప విమర్శించారు. డీసీసీ అధ్యక్షుడు బి. క్రాంతి నాయుడు తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 24న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా పనిచేసే అన్ని సంస్థలు తమ పరిధిలోనే వ్యవహరించాలని ఆయన అన్నారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హక్కులు వర్తించవని తీర్పు ఇవ్వడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని ఆరోపించిన మారెప్ప, ఎన్నికల్లో ఈవీఎంల బదులు బ్యాలెట్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ప్రధాని ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలు కాలేదని విమర్శించారు. వందే భారత్ రైళ్లు, అయోధ్య రామమందిరం నిర్మాణం, సర్దార్ పటేల్ విగ్రహం వంటి కొన్ని ప్రాజెక్టులు తప్ప, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయకుండా "విష కూటమి"గా మారిందని విమర్శించారు. క్రైస్తవ ఆస్తులపై ఆక్రమణలు జరుగుతున్నాయని, వాటికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు బి. క్రాంతి నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఆర్టికల్ 14, 15, 17, 25 ద్వారా సమానత్వం, మత స్వేచ్ఛకు రక్షణ ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పు మత స్వేచ్ఛకు విరుద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు. మత మార్పిడి చేసిన వారికి సామాజిక న్యాయం అందకుండా చేసే విధంగా తీర్పు ఉందని విమర్శించారు. దేశంలో ఇప్పటికీ వివక్ష కొనసాగుతున్న నేపథ్యంలో ఇలాంటి తీర్పులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగ ఉల్లంఘనలు చోటుచేసుకుంటే వాటిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపై ఉందని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులను దెబ్బతీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, కాంగ్రెస్ పార్టీ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డీవీ సాంబశివుడు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్‌సీ బజారన్న, ఐఎన్‌టీయూసీ సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్, సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డబ్ల్యూ సత్యరాజు, దస్తగిరి పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు 42 తులాల బంగారు స్వాదీనం



**నంద్యాల, మార్చి 29,ప్రభాతవార్త ప్రతినిధి :**
జలసాలకు అలవాటు పడి వివిధ పోలీసు స్టేషన్ పరిదిలోదొంగతాలకు పాల్పడిన అంతర్‌రాష్ట్ర దొంగను ఎట్టకేలకు అరెస్టు చేశామని జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్ చెప్పారు. అదివారము అయన యస్‌పి బంగ్లాలో విలేకర్లతో మాట్లాడుతూ సోహైల్‌ఖాన్, సమీర్‌ఖాన్, షోహైబ్ బిన్ మునాఫ్ ఖాన్ ,జహీర్ ఖాన్ అనే బెంగుళ్లూరుకు చెందిన వ్యక్తి నంద్యాల అత్మకూరు పోలీస్టు స్టేషన్ల్లో దొంగతనాలకు పాల్పడముతో అతనిని ఈ రోజు వెలుగోడు అత్మకూరు వెళ్ల రస్తాలో అరెస్టు చేసినట్లు యస్‌పి చెప్పారు. ఇతను అత్మకూరు పోలీసు సేష్టన్‌లో సుమారు 10తులాల బంగారుకాసుమాలచ ,బంగారు లాంగ్ చైన్ మరియు కమ్మలు, సుమారు 7.5 తులాలు, అలాగే బంగారు చిన్న హారము కమ్మలు వీటి బరువు 5తులాలు, అలాగే బంగారు రాళ్ల గాజులు వీటి బరువు 6తులాలు, అలాగే రెండుబంగారు బ్రాస్‌లైట్సు వీటి బరువు 4తులాలు, ఒక పెద్ద బంగారు నెక్లెస్ వీటిబరువు 4తులాలు, ,బంగారుకెంపుల పథకం చైన్ 3.5తులాలుమొత్తం అబరణాలు తూకము 40తులాలన్నారు, నంద్యాల 1టౌన్ కేసుల్లో 4బంగారు కమ్మలు, 3బంగారు రింగులు, రెండు బంగారు చెవిదుద్దులు రెండు కేసుల్లో కలిపి మొత్తం 42 తులాల బంగారు అభరణాలు దొంగిలించాడని చెప్పారు. వీటివిలేవ మొత్తం రూ 65 లక్షల దాకా ఉంటుందని యస్‌పి చెప్పారు. 2025వసంవత్సరములో అత్మకూరు మరియు నంద్యాల 1టౌన్ పరదిలోల పగటిపూట కన్నపు దొంగతానలకు పాల్పడుతూ పోలీసులకు దొరకుండా తప్పించుకుని తిరుగుతన్న ఈ ముద్దాయిని మశీదు దగ్గర,గెద్దాలమల్లి,వినామక నగర్ నాగవార బెంగుళ్లూరుకు చెందినవ్యక్తి అన్నారు ఇతనిని అదివారము అత్మకూరు వెలుగోడు మధ్యనునన్న యస్ఆర్‌బిసి కెనాలన పక్కన గల చెట్ల కింద అదుపనులోకి తీసుకోవడముమ జరిగింద న్నారు. ఈ కేసుకు సంబందించి డిఐజి అదేశాల మేరకు చేపట్టామని చెప్పారు. ఈకేసులో అత్మకూరు డియస్‌పి రామాంజీనాయక్ అద్వర్యంలో అత్మకూరు ఇంస్పెక్టరు మహేశ్వరరెడ్డి సిసియస్ పోలీసు సిబ్బంది ఇబ్రహీం(మున్నా) టీంలుగా ఏర్పడి చేదించారని చెప్పారు.



# బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**డోన్ మార్చి 29 ప్రభాతవార్త**
శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మూడవ రోజు ఆదివారం మండల పరిధిలోని వెంకటనానిపల్లె గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ నాయకుల పిలుపుమేరకు బండలాగుడు పోటీలను డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రారంభించారు అంతకుముందు కోట్ల సుజాతమ్మను గ్రామ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికి శ్రీరాములు దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు ఆమె వెంట టిడిపి సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి బండ దాత మాజీ ఎంపీపీ శేష ఫణి గౌడ్ గ్రామ నాయకులు సర్పంచ్ శీలం చంద్రశేఖర్ నాయుడు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు శైలేంద్ర శ్రీనివాస్ యాదవ్ శీలం భాస్కర్ నాయుడు 50వేల రూపాయలు దాత శీలం రామాంజనేయులు శీలం మనోహర్ నాయుడు అయ్య స్వామి శీలం త్రినాథ్ నాయుడు కాంట్రాక్టర్ తిరుపాల్ నాయుడు వంకం బాలన్న చిన్ను మాదన్న గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# చంద్రపల్లిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్యాపిలి మార్చి29ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చంద్రపల్లి గ్రామంలో ఆదివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ టిడిపి జెండా ఆవిష్కరించారు. అనంతరం శ్రీరామ నవమి ఉత్సవాలలో పాల్గొని రాతిదూలం పందాలను, చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ తరతరాల తెలుగు ప్రజల ఆకాంక్షలకు ప్రతి రూపమని తెలిపారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని పాటిస్తున్నామని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం టీడీపీ పుట్టిందని, టిడిపి ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, కోట్లాది మంది తెలుగు వారి ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపమన్నారు. టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందని గుర్తుచేశారు. చంద్రపల్లె గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే గ్రామ ప్రజల క్షేమంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ డైరెక్టర్ విజయకుమార్ కు సత్కారం



**కర్నూలు హాస్పిటల్ మార్చి 29 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్ కు సన్మానం కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ ఎమ్మెల్సీ బీటీ నాయుడు కర్నూలు జిల్లా డీబీసీ బ్యాంకు చైర్మన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర యాదవ్ సన్మానించడం జరిగింది.

# 4 తులాల బంగారును రికవరీ చేసిన 1టౌన్ పోలీసులు





**ఆదోని క్రైమ్ మార్చి ,29 ప్రభాతవార్త:**
ఆదోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారము మద్యాహ్నాము 12 గంటలకు 4 తులాల బంగారు పోగొట్టుకుని పోయిందని డయల్ 100కు ఫిర్యాదు కృష్ణమ్మ 65 వయసు మేదరిగేరి వృద్ధురాలు ఫిర్యాదు తో స్పందించిన సీఐ చంద్రశేఖర్ ఉత్తర్వులు తో స్టేషన్ సిబ్బంది పీసీ386 ఆగస్టిన్, పీసీ 926 పెద్దయ్యలు ఫిర్యాదు ఇచ్చిన వృద్ధురాలు ఇంటికి వెళ్ళి పోయిన బంగారును రికవరీ చేసి బాదితులకు అప్పగించడం పోలీసులు, వృద్ధురాలు సిఐకు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపింది.

# బసాపురంలో వివాహిత అనుమానాస్పద మృతి

**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు మండలం బసాపురం గ్రామంలో బోయ భారతమ్మ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందింది. కౌతాళం మండలం ఎరిగేరి గ్రామానికి చెందిన ఆమెను 14 సంవత్సరాల క్రితం బోయ నాగరాజుతో వివాహం చేశారు. ఆదివారం పొలం పనులకు వెళ్లిన ఆమె కాల్చుకున్న స్థితిలో మృతిచెందినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.